

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | శుక్రవారం | నవంబర్ 03,2023 | www.navatelangana.com



నేటి నుంచి నామినేషన్ల పర్వం

- 10వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్స్ స్వీకరణ
- నవంబర్ 13న స్క్రూట్నీ – 15న గుర్తుల కేటాయింపు
- ఎన్నికల నిబంధనలు పాటించాలి
- అభ్యర్థితో సహా ఐదుమందికి అనుమతి

నవ తెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీకి సంబంధించిన అభ్యర్థుల నామినేషన్స్ ప్రక్రియ, ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు అధికారులు స్వీకరిస్తారు. ఆర్డీఓ కార్యాలయంలో ఈనెల 3వ తేదీ నుండి 10 తేదీ సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మధ్యలో వచ్చే ఒక ఆదివారం సెలవు దినంగా ఉంటుంది. అభ్యర్థి వెంబడి నలుగురు మాత్రమే కార్యాలయంలోకి నామినేషన్ వేసేందుకు వెళ్లాలనే నిబంధనలు ఉన్నాయి. నామినేషన్ కార్యాలయం నుంచి 100 మీటర్ల వరకు నిషేధాజ్ఞలు ఉంటాయి. కేవలం అభ్యర్థికి సంబంధించిన వారిని మాత్రమే లోపలికి అనుమతిస్తారని, మిగతావారు 100 మీటర్లకు దూరంగా ఉండాల్సి ఉంది. కార్యాలయం ఆవరణ వెలుపల మీడియా గ్యాలరీ ఏర్పాటు చేస్తారు. ఎప్పటికప్పుడు సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్స్ పూర్తి సమాచారాన్ని మీడియా ద్వారా అంద జేస్తారు. ఆన్లైన్లో ఆయా నామినేషన్స్ పత్రాలను ఉంచుతారు. మొత్తం పది పార్టీలు ఉన్నాయని ఇందులో ఆరు జాతీయ పార్టీలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ఆమ్ ఆద్మీ తదితర పార్టీలు ఉన్నాయని తెలిపారు. అదే విధంగా రాష్ట్రీయ పార్టీలు బీఆర్ఎస్, తెలుగుదేశం, వైఎస్ఆర్ టిపీ, ఎంఐఎం పార్టీలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ పొలిటికల్ పార్టీలు పరిగణలోకి తీసుకుంటారు. అలాగే స్వతంత్ర అభ్యర్దిని పదిమంది బలపరిచేందుకు ఉండొచ్చు. అభ్యర్థికి ప్రతిపాదించేవారు నియోజకవర్గంలో ఎక్కడైనా సరే ఓటరై ఉండాలి. అభ్యర్థి దేశంలో ఎక్కడైనా ఓటరై ఉండాలి. నామినేషన్ ఫీజు రూ.10,000 అని, ఎస్సీ ఎస్టీలకు మాత్రం రూ. 5000లు కుల ధ్రువీకరణ పత్రం ఉండాలి. నామినేషన్ గడువుకు 48 గంటల ముందు జాతీయ బ్యాంకుల్లో అభ్యర్థి ఖాతా తెరవాల్సి ఉంది. తన కుటుంబ సభ్యుల పేరిట లేదా ఎలక్షన్ ఏజెంట్ పేరిట జాయింట్ అకౌంట్ ఉండాలి. నామినేషన్లు వేసేటప్పుడు ర్యాలీలు ప్రదర్శనలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి ఉండాలి. అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక అభ్యర్థి నాలుగు నామినేషన్ సెట్ లు వేయవచ్చు. అదేవిధంగా రెండు అసెంబ్లీ స్థానాలలో కూడా పోటీ చేయవచ్చు, ఆ విషయాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలియజేయాల్సి ఉంది. అభ్యర్థులు ఏ ఫారం బీఫారం అందజేయాలి. అభ్యర్థులు పై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలు ఏదైనా కోర్టులో శిక్షలు పడితే వాటికి సంబంధించిన వివరాలను తెలియజేయాలి. అదేవిధంగా రుణాలు వాటికి సంబం ధించిన వివరాలను కూడా అందజేయాల్సి ఉంది. కేసుల వివరాలకు సంబంధించి అభ్యర్థులు మూడు విడుతలుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ లో ప్రకటనలు ఇవ్వాల్సి ఉంది. నామినేషన్ తో పాటు జత పర్చవలిసిన పత్రములు, సూచనలు ఇలా ఉన్నాయి.

నామినేషన్ ఫారం -2 బీ

అన్నీ కాలాలు పూర్తిగా నింపాలి..

రూ.10 లు నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్ పైన నోటరీ అఫిడవిట్ ఫారం – 26 అన్ని కాలాలూ పూర్తిగా నింపాలి.2 స్టాంపు సైజు ఫోటోలు 2 2.5 సెంటి మీటర్లు కలిగి ఉండాలి. డిపాజిట్ పైకం రూ.10,000 జనరల్ కేటగిరి, రూ. 5,000 ఎస్సీ ఎస్టీ, కేటగిరి కుల దృవీకరణ పత్రం తో సహా పోటీ చేసే అభ్యర్థి వేరే నియోజక వర్గం నకు చెందిన ఓటరు నట్లయితే సంబంధిత ఈ ఆర్వో నుండి ఓటరు ధృవీకరణ పత్రం అందజేయాల్సి ఉంది. నామినేషన్ వేసే రోజుకు ఒక రోజు ముందుగా జాతీయం చేయబడిన బ్యాంకు నందు తెరిచిన బ్యాంకు అకౌంట్ వివరములు మరియు మొదటి పేజి జిరాక్స్ కాపీ సమర్పించ వలెను. జాతీయ లేదా రాష్ట్ర గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థి అయితే ఒక ప్రతిపాదిత ఓటరు. ప్రతిపాదిత ఓటరు ఖచ్చితంగా ఈ నియోజక వర్గం నకు సంబందించిన ఓటరు అయి ఉండవలెను. గుర్తింపు పొందని పార్టీ అభ్యర్థులు మరియు స్వతంత్రులు గా పోటీ చేసి అభ్యర్థులకు 10 మంది ప్రతిపాదిత ఓటర్లు షాద్ నగర్ నియోజక వర్గపు ఓటర్లు గా నమోదు అయి ఉండాలి. ఫారం–26 నందలి ఐటెం 8 వర్తించు అభ్యర్థి అయితే ప్రభుత్వ బకాయిలు లేనట్లు సంబంధిత అధికారి చేత జారి చేయబడిన ధృవీకరణ పత్రం. గుర్తింపు పొందిన జాతీయ / రాష్ట్ర పార్టీ అభ్యర్థి అయినట్లయితే ఫారం – ఏ , ఫారం బీ లు సమర్పించాలి..

జడ్చర్ల కుర్చీ కోసం ...

- ఇరువురి మధ్యన గట్టి పోటీ
- ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా వలసల జోరు

పోటా పోటీ ప్రచారం



నవతెలంగాణ – బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంపై అందరూ చూపు కొనసాగుతుంది. గత నెల 18న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్మారెడ్డి గెలుపు కోసం జడ్చర్లలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. టిఆర్ఎస్ అభ్యర్థి సమర్థవంతుడు గుణశీలి అయిన టువంటి అభ్యర్థిని అభివృద్ధి చూసి గెలిపిం చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా గల్లి గల్లి ఊరురా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ప్రచారం నామినేషన్ వేయక ముందే హోరాహోరీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి మండలములో రెండు మూడు గ్రూపులు ఏర్పాటు గడపగడపకు ఎన్నికల మేనిఫెస్టో చూయిస్తూ పార్టీ కార్యకర్తలు ఆకర్షించుకునే విధంగా ప్రచారం నిర్వహి స్తున్నారు. మూడవ సారి లక్ష్మారెడ్డిని లక్ష మెజా ర్టీతో గెలిపించు కునేందుకు వినోద్ రీతిలో ప్రచారం నిర్వహి స్తున్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం ముమ్మర ప్రయత్నం...

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి విన్నుత రీతిలో హోరాహోరీ ప్రచారం నిర్వహిస్తున్నారు. జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి గెలుపు కోసం ఈ నెల ఒకటో తేదీన ఆల్ ఇండియా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్లలో రోడ్ షో ప్రచారం నిర్వహిస్తున్నారు. అనురుద్ రెడ్డి ఒకసారి అవకాశం ఇవ్వాలని పదేపదే తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా అభివృద్ధి సమక్షంలో వాడవాడల్లో ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది నియోజకవర్గంలోని 4 మండలాలలో గ్రూపులుగా విడిపోయి ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నువ్వా నేనా అనే రీతిలో టిఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు .ఈ పార్టీ నుండి ఆ పార్టీకి ఆ పార్టీ నుండి ఈ పార్టీలోకి యువకులు కండువాలు మారుస్తున్నారు. ఓట్లు ఎవరికి వేస్తారో తెలియాల్సి ఉంది.

కాంగ్రెస్‌కు 11 సార్లు అవకాశమిస్తే ..

రైతుకు చేసిందేమీ ..?

- కాంగ్రెస్ కుట్రతో ఫిర్యాదు చేసి రైతు బంధు ఆపారు
- కోటకదిర ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ – మహబూబ్ నగర్

కాంగ్రెస్ ప్రభుత్వాలు సమీకరణలో 11 సార్లు అధికారంలో ఉన్నారని వారి పాలనలో రైతులకు కనీసం ఒక్క రూపాయి అయినా సాయం చేసింద్రా అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుబంధు ద్వారా ఇప్పటికే 11 సార్లు పంట సాయం అందించామని తెలిపారు. రైతుబంధు, రైతు బీమాతో ధీమా కల్పించామన్నరు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండలం ఓబులాయిపల్లి తండా, ఓబులాయపల్లి, కోటకదిర గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతును ఆదుకునేందుకు రైతుబంధు పథకం ద్వారా పాఠశాలయం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరలేక ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆపించారని మంత్రి విమర్శించారు. రైతుబంధును కేవలం నెల రోజులు మాత్రం ఆపగలరని ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.16 వేల రైతుబంధు సాయం అందిస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని, వలసలను శాశ్వతంగా నివారిస్తామని తెలిపారు.

జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, ఎంపీపీ సుధాశ్రీ, జెడ్పీటీసీ వేంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ అనిత, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, సర్పంచ్ రమ్య, నాయకులు రవీందర్ రెడ్డి, పాండురంగారారెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 33శాతం సత్వరమే అమలు చేయాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ నర్మద



జోగులాంబ గద్వాల : మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని జిల్లా కార్యదర్శి ఏ. నర్మద అన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సం ఘం (ఐద్వా) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మాటాడుతూ మహిళల సాధికారత అంటున్నారు.. మహిళల హక్కుల గురించి పోరాటం చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ మహిళలపై మాత్రం దాడులు, అఘా యిత్యాలు, అత్యాచా రాలు, కుల హత్యలు ఆగ డం లేదన్నారు. కనీ సం ఈ ఎన్నికల సంద ర్భంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమ లు చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో మేని ఫెస్టివల్లో మహిళలకు భద్రత విషయాలు పొందుపరచాలని కోరారు. ఈ సమావేశం లో భారతి, మహాదేవి, రమణమ్మ , వెంకటమ్మ , జయమ్మ పాల్గొన్నారు.

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శుక్రవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిక



బాలానగర్ : బాలానగర్ మండలంలోని చింతకుంటతండాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. తండాకు చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్, వార్డు సభ్యులు రాజేశ్వరి, శ్రీనివాస్, రమేష్ సహా 100 మంది నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి తమ పూర్తి మద్దతు నిస్తూ కారు గుర్తుకు ఓటువేసి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి. జిల్లా గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్. దొండ్లపల్లి ఎంపిటిసి అభిమన్యు రడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడ వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్లాసులను జయప్రదం చేయండి

మహబూబ్ నగర్ : సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 4, 5 తేదీల్లో జిల్లా క్లాసులు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సీఐటీయూ జిల్లా క్లాసులను నిర్వహిస్తున్నామని ఆదివారం రోజు ఉదయం 10గంటలకు వర్క్ షాపు జరుగుతుందని, అనంతరం దోపిడీ, శాస్త్రియ ఆలోచన, సరళీకృత ఆర్థిక విధానాలు కార్మికులపై ప్రభావం అనే అంశాల పైన రెండు రోజులు క్లాసులు రాజకీయ శిక్షణా తరగతులు సీఐటీయూ జిల్లా కార్యాలయం మహబూబ్‌నగర్లో నిర్వహిస్తు న్నామని, దీనికీ సీఐటీయూ అనుబంధ రంగాలైన అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనము ,వివో ఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, సంఘటిత, అసంఘటితరంగా కార్మికులందరూ, గ్రామపంచాయతీ,మునిసిపల్ తదితర కార్మికులందరూ అధిక సంఖ్యలో ఈ క్లాసులకు హాజరుకావాలని కోరారు.

అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో ..

బీఆర్ఎస్‌లో చేరిన జిల్లా ఇన్‌చార్జీ



రాజాపూర్ : తెలంగాణ ప్రభుత్వం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై గురువారం బీఆర్ఎస్‌లో చేరిన టీఎంఎస్ఎస్ గువ్వల లక్ష్మయ్య పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఖానాపూర్ గ్రామపంచాయతీ లోని సోమ్లా తండాలో చెందిన మాజీ వార్డ్ నెంబర్ మంజునాథ్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి పార్టీ గెలుపునకు తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఈ సందర్భంగా గువ్వల లక్ష్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ పట్ల ప్రభాకర్ రెడ్డి, యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ సర్పంచ్ చాంది నరసింహ నాయక్ వివిధ గ్రామాల సర్పంచ్ లు యువత అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇటింటీ ప్రచారం



రాజాపూర్ : మండలంలోని సింగమగూడ గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ చేపట్టిన పథకాలను వివరిస్తూ భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. అభివృద్ధి పనులను చూసి ఆకర్షి తులై బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్య క్షులు శ్రీశైలం యాదవ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న పోలింగ్ కేంద్రాలు

గండీడ్ : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలు సిద్ధమవుతున్నాయి. గురువారం రెడ్డి పల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కేటాయించిన 72,73 పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శి రమేష్ , గ్రామపంచాయతీ సిబ్బందితో కేటాయించిన గదులను సిద్ధం చేయించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు ఉండేలా చర్యలుతీసుకోవాలని ఎంపీడీవో రూపేందర్‌రెడ్డి సిబ్బందిని సూచించారు.

గ్రామాల్లో కారు జోరు..



గండీడ్ : మండలంలోని మన్సూర్ పల్లి,మన్సూర్ పల్లి తండా,పంచాంగల్ తండా,గండీడ్ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు గడపగడపకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న, మ్యానిఫెస్టోలో పేర్కొన్న పథకాలపై ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేసీఆర్ బీమా,సౌభాగ్య లక్ష్మి ద్వారా పేద మహిళలకు జీవన భృతి 3000/-,400 కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు16 వేలకు పెంపు,అన్నపూర్ణ పథకం ద్వారా అర్హులైన అందరికీ సన్న బియ్యం పంపిణీ ,ఆసరా పింఛన్ రూ.5016/- పెంపు, దివ్యాంగులకు రూ. 6000 దశలవారీగా పెంపు, వంటి పథకాలపై వివరించారు. పరిగి ఎమ్మెల్యేగా మరొకసారి భారీ మెజారిటీతో కొప్పుల మహేశ్ రెడ్డిని గెలిపించు కుందామని కార్యకర్తలు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న ఆరు గ్యారంటీలను నమ్మి,ఓటు వేసి మోస పోవద్దని, తెలంగాణ ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏం లేదని,తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలు అభివృద్ధి చెందాయని జెడ్పీ టీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, మండలనాయకులు చెన్నారెడ్డి, రామచం ద్రారెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి, అశోక్ గౌడ్,కృష్ణ గౌడ్,గ్రామయువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కారెక్కిన కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్



బాలానగర్ : నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కమ్మరి శ్రీనివాసులు,కాకర్లపహాడ్ గ్రామ అధ్యక్షుడు గొర్ల నర్సింహ, మాజీ స్కూల్ చైర్మన్ దండు యాదయ్య, వార్డ్ మెంబర్ సత్యం, పాశం రమేష్ తో పాటు 20 మంది ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి బీటలు పడ్డట్లు అయింది. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతునట్లు చెప్పారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా ప్రభుత్వం నుండి లబ్ది చేకురుతుందని అన్నారు. మంచి చేసే ప్రభుత్వనికి అండగా ఉండాలని కోరారు.పార్టీలో చేరిన నాయకులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చాలని గ్రామాల్లో చర్చించాలని తెలిపారు. రేపు నవంబర్ 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో లక్ష మెజారిటీసాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కృషి చేయాలని కోరారు.



దుస్తుల పంపిణీ

బాలానగర్ : బాలానగర్ యువ నాయకుడు బీఆర్ఎస్ శ్రీకాంత్ రెడ్డి బాలానగర్ గ్రామపంచాయతీ సిబ్బంది గురువారం శీతాకాలం సందర్భంగా వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల కార్మిక విభాగ అధ్యక్షుడు గుడిసెల యాదయ్య మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్, బాలానగర్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చక్రం చారి, పోల్దాస్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు .

తెలంగాణలో విజయం మనదే

- కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మోహన్ కుమార్
- కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ రూపొందించిన 6 గ్యారంటీలతో హిమాచల్ ప్రదేశ్ కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని తెలంగాణలో రావడం తథ్యం అని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మోహన్ కుమార్ మంగళం అన్నారు గురువారం జిల్లా కేంద్రం లోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లవలసిన బాధ్యత బూత్ స్థాయి కమిటీలదినని తెలిపారు. అందరూ ఐక్యంగా పనిచేస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అన్నారు. బూత్ స్థాయి కమిటీలు ఓటర్ లిస్టు ముందల పెట్టుకొని ప్రతి ఓటర్ యొక్క స్థితిగతును తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం సందర్భంగా 100శాతం భారీ మెజారిటీతో విజయం సాధిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. డబుల్ బెడ్రూం ఇల్లు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఈ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గడప గడపకు మన ఆరు గ్యారెంటీ పథకాలు చేరేలా మీరు ఈ నెల రోజుల పాటు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు వ్యవహారాల పరిశీలకుడు తమిళనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, శ్రీ కుమార మంగళం గారు, రాష్ట్ర కార్యదర్శి వినోద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ టౌన్ అధ్యక్షుడు లక్ష్మన్ యాదవ్, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు అజ్మత్ అలి,మండల అధ్యక్షుడు నర్సింహరెడ్డి హన్వాడ మండల అధ్యక్షుడు కృష్ణయ్యా యాదవ్, రాఘవేందర్ రాజు, హన్వాడ మండల మాజీ అధ్యక్షుడు వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు , యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు, ఓబీసీ సెల్ అధ్యక్షుడు, కౌన్సిలర్ బురుజు సుధాకర్ రెడ్డి , జిల్లా నాయకులు రాములు యాదవ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందర్ నాయక్, మాజీ జిల్లా మహిళ అధ్యక్షురాలు బెక్కరి అనిత , బూత్ స్థాయి అధ్యక్షులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

3

సమగ్ర తెలుగు దినపత్రిక

గద్వాల, నారాయణపేట

శుక్రవారం | నవంబర్ 3,2023 | www.navatelangana.com

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- బండ్ల సాయి సాకేత్ రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, ఎంపీపీ మనోహరమ్మా

ధరూర్ : గద్వాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ వెనక భాగంలో జరిగే ఈ నెల 6న ఉదయం 11:00 గంటలకు జరిగే ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్య కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరు అవుతున్నారని బండ్ల సాయి సాకేత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కేటిదొడ్డి మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధులతో సమావేశమై భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు గ్రామాల్లో తిరుగుతూ ప్రజల దగ్గరకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి సీఎం సభకు భారీ ఎత్తున తరలి వచ్చేందుకు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.

గృహప్రవేశ వేడుకల్లో.. సాయి సాకేత్ రెడ్డి

మండల కేంద్రంలోని తోడేలు గోవిందు నూతన గృహప్రవేశానికి బండ్ల సాయి సాకేత్ రెడ్డి

హాజరై ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. దరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మన్నాపురం సర్పంచ్ మహబూబ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఈశ్వర్, నాగరాజు, దాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : గద్వాల్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు.గురువారం గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా బూడిదపాడు, అమరవాయి, సద్దలోని పల్లి, మంగం పేట, అడవిరావుల చెరువు, నేతోనిపల్లి తండా, గ్రామాలలో బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ బలపరిచిన పథకాలను గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, బూడిదపాడు, అమర వాయి, సద్దలోని పల్లి,మంగం పేట, అడవి రావుల చెరువు, నేతోనిపల్లి తండా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి పెద్దపల్లి, కుర్తిరావుల చెరువు పవనం పల్లి నాయకులు, మహిళలు టపాసులతో గజమాలతో ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.

బహుజన జెండా ఎగురవేయాలి



గట్టు : మండలంలోని పలికాపురం గ్రామంలో 55వ రోజు సల్కాపురం గ్రామంలో ఏఐఎఫ్బి బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుంచి సింహం గుర్తు ద్వారా పోటీ చేస్తామని ఈ సందర్భంగా గద్వాల ప్రజలు అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరేయటానికి ప్రతి ఒక్కరూ పూర్తి మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

రేలింగిని పరామర్శించిన బండ్లా సాయి సాకేత్

ధరూర్ : మండలంలోని నీలహళ్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూన్న నీలహళ్లి బీఆర్ఎస్ కార్యకార్త రేలింగిను ఎమ్మెల్యే తనయుడు బండ్లా సాయి సాకేత్ పరామర్శించిన మనో ధైర్యాన్ని కల్పించి.. మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేస్తామని ధైర్యం చెప్పారు. బండ్లా సాయి సాకేత్ రెడ్డి తనతోపాటు కలిసి పాగుంట సర్పంచ్ తనయుడు నవీన్ కుమార్ రెడ్డి, చరణ్, రాజు, అమిరేష్, జగన్ పాల్గొని అందరూ కలసి రేలింగ్‌కు మనో ధైర్యాన్ని కల్పించి మేము మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేస్తామని ధైర్యం చెప్పారు.

కాంగ్రెస్‌లో చేరిక

ధరూర్ : గద్వాల పట్టణంలోని 10వ వార్డ్ పాల రాముడు అధ్వర్యంలో బీఆర్ఎన్, బీజేపీ నాయకులతో కలిసి 50 మందితో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 37వ వార్డ్ సభ్యుల చేరిక. గద్వాల పట్టణంలోని 37వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దిల్లీవాల పరమేష్ అధ్వర్యంలో 60 మంది కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ యూ సఫ్, ఇషాక్,గోల్డ్ షాప్ మహిమూద్, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్,తుమ్మల నరిసింహులు, మజీద్,గంజిపేట్ తిమ్మన్న, జమ్మిచేడు ఆనంద్, జమల్,ఇలియాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



జోగులాంబ గద్వాల : బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ సీనియర్ నాయకుడు జనార్ధన్ గత ముప్పై సంవత్సరాలుగా బీజేపీలో పనిచేస్తున్న సుంకులమ్మ మెట్టు వీధికి చెందిన సీనియర్ నాయకుడు జనార్దన్, ఆయనతో పాటు బీజేపీ మహిళా నాయకురాలు భారతిలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం మున్సి పల్ చైర్మెన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా బీజేపీలో వివిధ రకాలుగా సేవలంచానని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వున్నా తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధిలో ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన పతకాలను ,రాష్ట్ర అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారన్నారు. గతంలో ఏ నాయకులు చేయని అభివృద్ధి నేడు ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి గద్వాల ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు.నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, పేదలకు డబుల్ బెదురూమ్లు ఇలా ఎన్నో రంగాలను అభివృద్ధి పరిచారన్నారు .మన గద్వాల ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి పెద్ద మెజార్టీతో ఎమ్మెల్యే కృష్ణమో హన్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రాంత అభివృద్ధి మీ అందరి సహారంతోనే చేశానని, ఇక ముందు కూడా మీ సహాకారం వుండాలని అభివృద్ధిలో ఇంకా ముందుకు వెళ్తామ్మన్నారు. పార్టీలో చేరిన ప్రతి వ్యక్తికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని, ప్రతి వార్డులో ఊళ్ళల్లో కార్యకర్తలు అందరు కలిసి కట్టుగా పనిచేసి మన పార్టీని పెద్ద మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దౌలూ, శ్రీను, నాయకులు నాగులు యాదవ్, మాజీ కౌన్సిలర్ వై శ్రీనివాసులు, వంట భాస్కర్, కోటేష్, గోవిందు, మధు, వెంకట్ నర్సయ్య,సుదర్శన్, డిష్ పర్శ, డెకరేషన్ శంకర్, నవీన్,హరి,కూరగాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే

- ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి



గట్టు : మేనిఫెస్టోను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సల్కాపురం గంగి మన్ దొడ్డి గ్రామలలో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డిగ్రామ సర్పం చులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారంభించారు. ఎమ్మెల్యే తనయుడు బండ్లసాయి సాకేత్ రెడ్డి మాట్లాడారు. ముచ్చటగా మూ డోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడం నాన్నని మరొక్కసారి ఎమ్మెల్యేగా చేయడం ఒక్కటే మార్గం అన్నారు. నవంబర్ 30 తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్ని కల్లో సీఎంగా కేసీఆర్ ని, ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమో హన్‌రెడ్డిని మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ జంబు రామన్ గౌడ ,ఎంపీపీ జె. విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఉప సర్పంచులు ఆంజనేయులు,ధూమ్ అంజి,గట్టు మండల సర్పంచులు, ఎంపిటిసిలు,సింగల్ విండో డైరెక్టర్లు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి కృష్ణ, పి జయసింహారెడ్డి, శివప్ప, పుగ్యాల, తిమ్మయ్య, బీఆర్ఎస్ వెంకటేష్, లక్ష్మణ్, బల్గేర రామకృష్ణ నాయుడు,వెంకటేష్, నవీన్ దుబ్బరాజు గాలి తిమ్మన్న సందె తిమ్మప్ప, నెట్టయ్య జయ రాజ్, నల్లరాజు,గాండ్ల వీరేష్,చిన్న నరసప్ప,పెద్ద నరసప్ప, హుస్సేన్,గుడిసె వెంకటన్న, కావలి నరసి ంహులు, కుంటి రాములు, కావలి ఈరన్న,గుడిసె నరసింహులు, రాము, ఊరు కుందు, తిరుమలేశు, వస ంతు జయ రాజు, గుడిసె నర సిం హులు, గోవిందు, సి ద్ధూ, ప్రాణేష్, నవీన్, కో ఆప్షన్ మెంబర్ ఇమామ్ సాబ్, యూత్ అధ్యక్షులు సంతోష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనంద్, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దుచేయాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు



జోగులాంబ గద్వాల : చిత్తనూర్‌లో అక్రమంగా నెలకొల్పిన ప్రమాదకరమైన ఇథనాల్ ఫ్యాక్టరీ ని బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రెండు సంవత్సరాలుగా శాంతియుత నిరసన ఆందోళన చేస్తున్న ప్రజలపై దాడీకి పురమాయించి అక్రమ కేసులు బనాయించడం హేయమైన చర్య అని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వ అప్రజాస్వామిక దుర్మార్గ చర్యను ముక్తకంఠంతో ఖండించారు. హై కోర్ట్ న్యాయమూర్తులతో సమగ్ర విచారణ జరిపించి దోషుల్ని శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని టీ.ఎన్జీఓ బిల్డింగ్ లో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండి.ఇక్బాల్ పాషా అధ్యక్షతన గురువారం మరికల్ మండలంలోని చిత్తనూర్‌లో విషయాన్ని విరజిమ్మే ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుకు ప్రజలు చేస్తున్న ఆందోళన - దాని వాస్తవ పర్యవసానాలు - ప్రజాసంఘాల కర్తవ్యాలు, అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల , పార్టీల నాయకులు , కామ్రేడ్ ఆంజనేయులు సీపీఐ జిల్లా కార్యదర్శి , సోమశేఖర్, ప్రముఖ న్యాయవాది , గోపాల్ యాదవ్ , రైతాంగ సమితి రాష్ట్ర నాయకులు , గోపాల్ రావు, రైతు సంఘం , సత్యారెడ్డి , రైతాంగ సమితి , పాస్టర్ అశోక్ కుమార్, సాదాతుల్లా , ఇన్సాఫ్ కమిటీ జిల్లా నాయకులు, తిప్పన్న , రైతాంగ సమితి తదితరులు ప్రమాదకారక చిత్తనూర్ ఇథనాల్ ఫ్యాక్టరీ దుషఫలితాలు , దాని రద్దుపై ప్రసంగించారు.

బీఎస్పీ ఎన్నికల ప్రచారం

అలంపూర్ : బహుజన్ సమాజ్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని అలంపూర్ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఎంసీ కేశవరావు, వారి సతీమణి సుధా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాలుగా అలంపూర్ నియోజకవర్గాన్ని పాలకులు భ్రష్టు పట్టించారని, సరైన సమయానికి నీళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలలో పింఛన్ అందక, ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల కోసం, పేదల కోసం పోరాడే ఏకైక పార్టీ బిఎస్పి అని అలంపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కొరకు పోరాటం చేసేది బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు. నవంబర్ 30వ తారీఖున జరగబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు జోగులాంబ బాల బ్రహ్మేశ్వరుల ఆలయాలను, పెద్ద దర్గా, అలంపూర్‌లోని చర్చిని దర్శించుకున్నారు. అనంతరం పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఎంజి కృష్ణ, జిల్లా సెక్రెటరీ రాంప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు బోరెల్లి మహేష్, నియోజకవర్గ అధ్యక్షులు తిరుపాల్, నియోజకవర్గ ఇన్చార్జి మధు గౌడ్, కనకం బాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, అలంపూర్ మండల అధ్యక్షులు



సురేష్, కన్వీనర్ నాగరాజు,.ఉండవెల్లి మండల అధ్యక్షులు ప్రభుదాస్, మానపాడు మండల అధ్యక్షులు శాంత కుమార్, కన్వీనర్ రవి, ఇటికాల మండల అధ్యక్షులు యువరాజు, ఎర్రవల్లి మండల నాయకులు వడ్డేపల్లి మండల అధ్యక్షులు లక్ష్మన్న మరియు వారి టీం, రాజోలి మండల అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నారాయణపేటలో.. ఆసక్తికర పోటీ

- ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు పోటీ
- ఇద్దరూ.. చిట్టెం నర్సిరెడ్డి కుటుంభానికి చెందిన వారే
- ఒకరూ..కాంగ్రెస్ మరొకరు బీఆర్ఎస్ నుంచి పోటీ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి





రెండు ప్రధాన పార్టీల నుంచి ఒకే కుటుంభానికి చెందిన చిట్టెం రామ్మోహన్‌రెడ్డి , ఆయన తమ్ముని కూతురు చిట్టెం పర్ణికారెడ్డి పోటీ పడుతున్నారు. 2005లో నారాయణపేటలో జరిగిన మావోస్టుల కాల్పోల్లో నర్సిరెడ్డితో పాటు వెంకటేశ్వర్‌రెడ్డి చనిపోయారు. అతను కాంగ్రెస్ యువజన అధ్యక్షులుగా కొనసాగారు. ఇప్పుడు ఆయన కుమార్తె... చిట్టెం పర్ణికారెడ్డి నారాయణపేట నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ పడుతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు పోటీ పడుతుండటంతో ఆసక్తి నెలకొంది. మక్తల్ నుంచి చిట్టెం నర్సిరెడ్డి కుమారుడు రామ్మోహన్‌రెడ్డి బీఆర్ఎస్ తరపును పోటీ చేస్తున్నారు. చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా మక్తల్ నుంచి 2005లో పోటీ చేసి 40 వేల పై చిలుకు ఓట్ల మేజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత 2014లో సీ. రామ్మోహన్‌రెడ్డి ఎల్లారెడ్డిపై 10027 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. 2018 లో జరిగిన ఎన్నికల్లో 48315 ఓట్ల తేడా తో స్వతంత్ర్య అభ్యర్థి జలంధర్‌రెడ్డిపై గెలిచారు. చిట్టెంవెంకటేశ్వర్‌రెడ్డి కుమార్తె చిట్టెం పర్ణికారెడ్డి నారాయణపేట నుంచి బరిలో నిలుస్తున్నారు. నారాయణపేట నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొదటి 2009లో వై ఎల్లారెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ ఐ అభ్యర్థి సుగప్పపై 12143 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి రాజేందర్‌రెడ్డి పోటీ చేసి అభ్యర్థి శివకుమార్‌రెడ్డిపై 2270 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లో రాజేందర్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి పోటీ బీఎల్ఎఫ్ అభ్యర్థి శివకుమార్‌రెడ్డిపై 15187 ఓట్ల తేడాతో గెలిచారు. మక్తల్ నుంచి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మూడు సార్లు గెలిచారు. నర్సిరెడ్డిపై ఉన్న గౌరవం ఆయనను నక్సలైట్లు కాల్చి చంపడంతో ఆయన పట్ల సానుబూతితో గెలుపొందారు. ఆతర్వాత బీఆర్ఎస్‌లో చేరి రెండు సార్లు విజయం సాధించారు. ఈ సారి కాంగ్రెస్ నుంచి డీసీసీ అధ్యక్షులు వాకిట శ్రీహరి పోటీ పడుతున్నారు. ఇతనికి బీసీ సామాజిక వర్గానికి చెందిన మద్దతు ఉంది. రెండు సార్లు టికెట్ కోసం ప్రయత్నం చేశారు. ఈ సారి టికెట్ రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నారాయణపేట నుండి రాజెందర్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి బరిలో ఉంటున్నారు. ఇతఁకి పోటీగా చిట్టెం పర్ణికారెడ్డి పడుతున్నారు. ఈమెకఁ చిట్టెం అనుచరులు, శ్రేయోబిలాషుల మద్దతు సంపూర్ణంగా ఉంటుంది. ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కావడం, పర్ణికారెడ్డి మహిళ కావడం ఆమె గెలుపునకు అవాకాశాలు ఉన్నాయి.

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్



కందనూలు : జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. లాంఛనప్రా య ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తూ నవంబర్ 3న తెలం గాణ శాసనసభ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ రాష్ట్ర ఎన్ని కల కమిషన్, విడుదల చేసిన వెంటనే, ఆర్‌ఓ కార్యాలయా ల్లో నోటిఫికే షన్ వెలువడిన తర్వాత ఉదయం 11గంటల నుండి నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకున్న ట్లు తెలిపారు. ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. శుక్రవారం నుండి ప్రతిరోజు నాగర్‌క ర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేష న్లను స్వీకరిస్తామన్నారు. నామినేషన్ల ప్రక్రియను పారదర్శ కంగా చేపట్టేందుకు సీసీ కెమెరాలతో పాటు వీడియో కెమెరాలతో చిత్రీకరిస్తున్నామన్నారు. ఆర్‌ఓ కార్యాలయం బయట, లోపల కూడా సమయ నిబంధనల కోసం ఎలక్ట్రా నిక్ వాచ్‌లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఆర్‌ఓ కార్యా లయానికి వంద మీటర్ల దూరంలో ఇతరులు ఎవరికి అను మతి ఉండదన్నా రు. నామినేషన్లు స్వీకరించే మొదటి రోజు నుంచి ప్రక్రియ ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఆయా ఆర్‌ఓ కార్యాలయాల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటుందన్నారు. నామి నేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు రిటర్నింగ్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ కు హాజరయ్యేందుకు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.



మక్తలో పోటీ దారులు

ఆత్మకూరు : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గంలో ప్రధాన పోటీ దారులు, ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో ఇప్పటి వరకు ప్రకటించిన వివిధ పార్టీలు 1) సిట్టింగ్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి 2) వాకిటి శ్రీహరి, 3) జలంధర్ రెడ్డి4) వర్కటం జగన్నాథ౯ెడ్డిలు నియోజకవర్గంలో గత 2018 ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి 78, 538 ఓట్లు రాగా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన జల ంధర్ రెడ్డి, 31, 258 ఓట్ల తో రెండవ స్థాన ంలో నిలిచారు, కొత్తకోట దయాకర్ రెడ్డికి 26, 448 రాగా బీజేపీ అభ్యర్థి కొండయ్యకు 20,131 వచ్చి నవి. చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే చిత్ర నర్సిరెడ్డి దంపతుల కుమారుడు. 2005 ఆగస్టు 15న ఈయన తండ్రిగారైన చిట్టెం నర్సిరెడ్డి మావోయిస్టు కాల్పులు మరణించడంతో ఉప ఎన్నికల్లో రామ్మోహన్ రెడ్డి గెలుపొందడం జరిగింది. 2016, 2018లో తిరిగి ఎమ్మెల్యేగా విజయం సాధించడం జరి గింది. వాకిటి శ్రీహరి ఈయన మక్తల్ పట్టణానికి చెందిన సీనియర్ ప్రజా ప్రతినిది. మక్తల్ పట్టణం నుంచి సర్పంచి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫ్లో లీడర్‌గా అనేక సంవత్స రాలు ప్రజాప్రతినిధిగా పేరు ఉండ డంతో కాం గ్రెస్ పార్టీ ఆయనకు టికె ట్ కేటా యించింది. జలం ధర్ రెడ్డి నర్వ మం డల కేంద్ర ంలో చెందిన ఆ యన గత ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసి రెండవ స్థానంలో 31, 258 ఓట్ల సంపా ధించాడు. 2019లో బీజేపీ చేరి ప్రస్తుతం భారతీ య జనతా పార్టీ నుంచి పోటీలో ఉన్నారు. వర్కటం జగన్నాథ్ రెడ్డి నియోజకవర్గం విజే ఆర్ ఫౌండేషన్ స్థాపించి ప్రతి మంది మండలానికి వాలంటీర్లు ఏర్పాటు చేసి గత కొన్ని సంవత్సరాల నుంచి స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు, విద్యార్థులకు నియోజకవర్గంలోని పేదప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. ఇదివరకు టిఆర్ఎస్ పార్టీలో ఉండి ఇటీవల టికెట్ కోసం ఆశించి, టికెట్ రాకపో వడంతో టిఆర్ఎస్ రాజీనామా చేయడం జరి గింది. కొన్ని రోజుల క్రితం బిఎస్పి లో చేరగా పార్టీ ఆయనకు అధి ష్టానం పార్టీ టికెట్ కేటా యించింది. నియో జకవర్గం నుంచి బీఎస్పీ నుంచి బరిలో ఉన్నారు.

మాతృ మరణాలకు ..

వైద్య సిబ్బంది కారణమైతే చర్యలు : కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో మాతృ మరణాలకు వైద్య సిబ్బంది ఆలసత్వ మే కారణమని విచారణలో తేలితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పీ.ఉదయ్‌కుమార్ హెచ్చరించారు. సమీకృత కలెక్ట రేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మాసాల్లో జిల్లాలో సంభవించిన 4 మాతృ మరణాలు సంభవించ డానికి గల కారణాలపై జిల్లా కమిటీ సమావేశంలో రఘుపతిపేట, తా డూరు, సిద్దాపూర్, లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్య సిబ్బంది, మాతృ మృతుల కుటుంబ సభ్యులతో మరణాల గల కారణాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో మాతృ మరణాలకు ఆస్కారం లేనివిధంగా వైద్యు లు, వైద్య ఆరోగ్య, శాఖ సిబ్బంది పనిచేయాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ వైద్య సహాయం అందిం చాలన్నారు. వైద్యాధికారులు ఎల్లవేళలా అందుబా టులో ఉంటూ పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలన్నారు. వైద్య సిబ్బంది రిపోర్టులు నింప డంలో కాకుండా, గర్భిణీ మహిళల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా చిత్తశుద్ధితో వైద్య సహాయం అందజేయాల న్నారు. మరణాలు యాంటె౯నేటల్, పోస్టనేటల్‌లో సంభవి స్తున్నా యా, మరణాలు సంభవించడానికి గల కారణా లేమి టి, గర్భిణీలలో రక్తహీనత, పోషకాహార లోపం, ఇతర కార ణాలు ఏమైనా ఉన్నాయా అనేది సంబంధిత వైద్యులు సిబ్బంది పూర్తిగా విశ్లేషించారు. రాబోయే సమీక్ష సమావే శం నాటికి మాతృ, శిశు మరణాలు ఉండకూడదని, ఏవైనా జరిగితే మెజిస్టీరియల్ ఎంక్వైరీ ఉంటుం దని కలెక్టర్ హెచ్చ రించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్, నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జర్నల్ ఆస్ప త్రి గైనకాలజిస్ట్ డాక్టర్ నీలిమ, అచ్చంపేట, కల్వకుర్తి ఆస్ప త్రుల గైనకాలజిస్టులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ విజయ్ కుమార్, రఘుపతిపేట, సిద్దాపూర్, తాడూర్, లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, వైద్యారోగ్య శాఖ సిబ్బందిమృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులుగా రాజేంద్ర సింగ్


వనపర్తి : వనపర్తి జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులుగా రాజేంద్ర సింగ్ నియమి తులయ్యారు. ఐ.ఆర్.ఎస్. రాజస్థాన్ 2008 బ్యాచ్ కు సంబంధించిన రాజేంద్ర సింగ్ గురు వారం సాయంత్రం వనపర్తి చేరుకోగా ఐ.డీ. ఒ.సీ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు పుష్ప గు చ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం ఎన్నికలకు సంబం ధిం చిన ప్రణాళిక, ప్రొఫైల్ ను పరిశీలించారు. కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు వనపర్తి నియోజ కవర్గానికి ఏర్పాటు చేసిన వ్యయ కమిటీ కార్యాలయాన్ని, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ, మీడియా సెంటర్ ను పరిశీలించి ఇప్పటి వరకు సీజ్ చేసిన వివరాలు, ప్రకటనలకు సంబం ధించిన అంశాలు పరిశీ లించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు, ఆర్డీవో పద్మా వతి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవయ కమిటీ నోడల్ అధికారి శ్రీనివాసులు, డీపీ ఆర్. ఓ సీతారాం తదితర రెవెన్యూ అధికారులు వ్యయ పరిశీలకుల వెంబడి ఉన్నారు.



మండల సమాఖ్య సొమ్ము 'గోల్‌మాల్'

- ఓబీల సంతకాలు ఫోర్జరీ
- తప్పుడు ఖర్చులు చూపి నగదు స్వాహా
- ఏళ్లతరబడి నష్టాల్లో మండల సమాఖ్య
- అకౌంటెంట్ చేతివాటం
- అధికారుల నిర్లక్ష్యం





నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

కంచె చేను మేసింది అనే చందంగా మండల సమాఖ్య ఆర్థిక స్థిరత్వం కోసం మహిళలు ఏర్పాటు చేసుకున్న అకౌంటెంట్ నే సమాఖ్య సొమ్మును గోల్ మాల్ చేశారు. అమ్రాబాద్ మండల మహిళా సమాఖ్య నందు దాదాపు 37 గ్రామ సంఘాలు 7వేలకు పైగా మహిళలు ఉన్నారు. ప్రతి ఆర్థిక లావాదేవీలను సక్రమంగా నిర్వహించి సమాఖ్య బలోపేతానికి గాను అకౌంటెంట్‌గా మల్లేష్ అనే వ్యక్తిని నియమించుకున్నారు. గత కొన్నేళ్లుగా కార్యవర్గ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సమాఖ్య సొమ్మును చెక్ పవర్ కలిగిన కార్యవర్గ సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసి తీర్మానాలు, అనుమతులు లేకుండా ఇష్టా రీతిగా ఖర్చు చేశారు. గ్రామ సంఘాల నుండి మండలానికి చెల్లించే ఆయా అప్పులలో తనకు ఇష్టం వచ్చినట్లు చెల్లింపులు చూపడం వాటిని సక్రమంగా నమోదు చేయక పోవడం వచ్చిన సొమ్ములో ఎక్కువ మొత్తం వడ్డీ కింద చూపి నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు లు చేశారు. ప్రతి నెలా నిర్వహించే సమావేశాలలో ఆర్థిక అంశాలపై చర్చించక పోవడం, సమావేశాలు జరపక పోవడం, తీర్మానాలు లేకపోవడం వలన పెద్దగా ఎవరికి వెలుగులోకి రాలేదు. ఇదే అదునుగా చేసుకుని లాక్‌డౌన్‌లో కూడా కార్యవర్గ సమావేశాలు నిర్వహించినట్లు చూపి తప్పుడు బిల్లులు పెట్టి నగదు మళ్లింపు చేశారు. ఆ డబ్బును వేసిన వారి అకౌంట్ నుండి తిరిగి తాను నగదు రూపంలో, ఫోన్ పే ద్వారా తన ఖాతాకు వేయించుకున్నారు. ఈ కారణంగా మండల సమాఖ్య తీవ్రంగా నష్టాలలో కూరుకు పోయింది.

అధికారుల అండదండతో అవినీతి..

ప్రతి మూడు నెలలకు ఒక సారి అంతర్గత ఆడిట్ నిర్వహణ, ఏడాదికి ఒక సారి సంస్థాగత ఆడిట్ నిర్వహిస్తారు. కానీ కార్యవర్గం కు కూడా తెలియకుండా సీక్రెట్ గా ఆడిట్ లు నిర్వహించి తప్పుడు బిల్లులతో తూతూ మంత్రంగా ఆడిట్ చేయించి తప్పుడు నివేదికలు చూపేవారు. ఓబీల సంతకాలు లేకున్నా, ఖర్చులకు సంబంధించిన తీర్మానాలు లేకుండా ఆడిట్ నిర్వహించడంలో ఉన్నతాధికారుల ప్రమేయం కూడా ఉన్నట్లు తెలుస్తుంది.

బయటపడ్డా చర్యలు నిల్..

అమ్రాబాద్ మండల సమాఖ్య అవినీతి విషయం కార్యవర్గ సభ్యుల అనుమానంతో వెలుగులోకి వచ్చింది. దీంతో వారు అకౌంటెంట్ రూమ్‌కు తాళం వేసి పుస్తకాలను స్వాధీనం చేసుకుని జిల్లా అధికారులకు సమాచారం అందించారు. కాగా జిల్లా అధికారులు వచ్చి విచారణ చేసి ఆర్థిక అవకతవకలు జరిగినట్లు నిర్ధారించారు. సదరు వ్యక్తి రెండేళ్ల ఎంక్వైరీలో చేసిన తప్పులను రికవరీ చేసేలా సూచించారు. మిగిలిన వాటిపై త్వరలో విచారణ చేస్తామని తెలిపారు. కాగా దర్యాప్తు జరిపి 2 నెలలు దాటినా సెప్టెంబర్ 30 న చెల్లించాల్సిన నగదును చెల్లించక పోయినా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీని వలన మండల సమాఖ్య కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఇతర సిబ్బందికి రెండేళ్లుగా వేతనాలు కూడా చెల్లించక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా ఉండడంలో అవినీతి విషయంలో అధికారుల హస్తం కూడా ఉండవచ్చనే అనుమాలు వ్యక్తం అవుతున్నాయి.

కుంటుబడ్డ సమాఖ్య నిర్వహణ..

మహిళా సంఘాల సాధికారతే లక్ష్యంగా మండల స్థాయిలో నిర్వహిస్తున్న మండల సమాఖ్య అకౌంటెంట్ ఆర్థిక అవకతవకల కారణంగా కుంటున బడింది. ప్రతి నెలా నిర్వహించాల్సిన సమావేశాలు జరగడం లేదు. ఇతర సిబ్బందికి వేతనాలు సక్రమంగా అందడం లేదు. దాదాపు ఏడాదికి పైగా వేతనాలు అందక పోవడంతో సమాఖ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పట్టించుకోవాల్సిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలేశారు. దీంతో సమాఖ్య పూర్తిగా లాస్ లోకి వెళ్ళింది. నెల నెలా సక్రమంగా వసూలు కావాల్సిన పైకం సైతం అవకతవకల కారణంగా ఎవరు చెల్లించడం లేదు. తిరిగి కడితే లెక్కలు ఉండవని కట్టడం మానేసినట్లు తెలుస్తుంది. కాగా ఆఫీస్ కరెంట్ బిల్ గత కొన్ని నెలలుగా చెల్లించక కరెంట్ కూడా తీసేశారు. దీంతో గ్రామ సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, మండల పరిధిలోని మహిళలు తీవ్రంగా నష్టపోతున్నారు.

వనపర్తి గడ్డను శాసించేదెవరో..?

నవతెలంగాణ - రేవల్లి



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థుల్లో టెన్షన్ పెరుగుతున్నది. మొన్నటిదాకా ఒక లెక్క, ఇప్పుడు ఒక లెక్క. వనపర్తి కోటపై ఈ సారి జెండా ఎగరేసే పార్టీ ఏ ద౯న్న ది ఆసక్తి కరంగా వ౯రింది. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మొదటిసారి గెలిచి ముచ్చటగా రెండవసారి గెలవాలని బరిలో దిగారు. మరోపక్క కాంగ్రెస్ ఎలాగైనా సరే వనపర్తి గడ్డపైన జెండా ఎగరాయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఎలక్షన్ వచ్చిన ప్రతిసారి పాలిటిక్స్ ఎప్పుడు హాట్ గానే ఉంటు న్నాయి. గతంలో వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చిన్నా రెడ్డి మంత్రిగాను పనిచేశారు. ఒకప్పుడు టీడీపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పరిస్థితులు ఉండేవి, అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత లోకల్ పాలిటిక్స్‌లో ఊహించని మార్పులు వచ్చాయి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై 4,291 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఓడిపోయిన కూడా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇప్పటివరకు పార్టీని వీడకుండా బీఆర్ఎస్ క్యాడర్ను కాపాడుకుంటూ వస్తూ 2018లో టిఆర్ఎస్ నుంచి పోటీ చేసి నిరంజన్ రెడ్డి ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి పై 51 వేల 685 ఓట్ల బంపర్ మెజారిటీతో మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ ఈసారి వనపర్తి గడ్డపైన ఆ పార్టీ నుండి అసెంబ్లీ ఎన్నికలలో మంత్రి నిరంజన్ రెడ్డి ని ఢీ కొట్టాలంటే కాంగ్రెస్ నుంచి బలమైన నాయకుడు కావాలి అది మెఘా రెడ్డి వల్లే అవుతుందని కొందరు గుసగుసలాడుతున్నారు. చిన్నారెడ్డికి అనుభవ రాజకీయం చాలా గొప్పదే కావచ్చు కానీ పెద్ద మనసుతో ఒకసారి కొత్తవారికి కూడా అవకాశం ఇస్తే బాగుండు అని మాట్లాడుకుంటున్నారు కార్యకర్తల. కాంగ్రెస్ పార్టీలో అధికారమే లక్ష్యంగా పాములు కలుపుతూ పార్టీలో కొత్త, పాత ఓటర్లకు, కార్యకర్తలకు చిక్కు ముడి పడింది. బీఆర్ఎస్ క్యాడర్ నుంచి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిలబడితే, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి మరియు ఎంపీపీ మేఘా రెడ్డి బరిలోకి దిగారు. చివరికి చిన్నారెడ్డికె టికెట్ దక్కింది. కానీ ఇక్కడే ఓటర్లకు, కార్యకర్తలకు ఒక చిన్న చిక్కు పడింది. నియోజకవర్గ నేతల మధ్య వార్ రోజురోజుకూ ముదురుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి లీడర్ల నడుమ ఉప్పు, నిప్పు లాంటి పరిస్థితి ఉండడంతో జిల్లాలోని వారి ఫాలోవర్స్ గ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం పోరాడుతున్నారు.

గందరగోళంగా ఎన్నికల సర్వేలు..

పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ పదుల సంఖ్యలో సర్వేలు పుట్టుకొస్తున్నాయి. ఒక్కో సర్వేలో ఒక్కోలా రిజల్ట్ వస్తున్నది. ఓ సర్వే ఓ పార్టీకి అనుకూలంగా, ఇంకో సర్వే ఇంకో పార్టీకి అనుకూలంగా చెబుతున్నది. సర్వే వేరు వేరు ఫలితాలు ప్రకటిస్తూ జనాన్ని గంధగోళానికి గురి చేస్తున్నాయి. ఈ సర్వేలు పార్టీలే సొంతంగా చేస్తున్నాయని పొలిటికల్ సర్కిళ్లలో చర్చ నడుస్తుంది.



ముమ్మరంగా కొనసాగుతున్న..

బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ- వంగూరు

హైట్రిక్ సాధించుటకు మీరందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం వంగూరు మండలంలో ప్రచారం మొదలు పెట్టేముందు ఎమ్మెల్యే తన అనుచరులతో గెల్వలంబ మాత దేవాలయాన్ని దర్శించుకుని ప్రచార కరపత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని మొదలుపెట్టారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో గడప గడప తిరుగుతూ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలాని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను చూసి జనాలు నీరాజనాలు పలుకు తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారు ఈ రోజు సంతో షంగా ఉన్నారంటే కల్యాణ లక్ష్మి రైతుబంధు రైతు బీమా కెసిఆర్ కిట్టు ఇంటింటికీ నల్ల 24 గంటల విద్యుత్తు వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినందుకు కెసిఆర్ చెంతకు చెందుతున్నారు అని అన్నారు. హైట్రిక్ సాధించుటకు మీ అందరి కృషి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కి మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, పిఎసిఎస్ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, మంద రాజేందర్ రెడ్డి వెంకటేశ్వరరావు మాజి మండల అధ్యక్షుడు గణేష్ రావు, నరేందర్ రావు, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్, ఎల్లాగౌడ్ హరినాథ్ రాజా రంగారావు భాస్కరరావు ఆనంద్‌రెడ్డి పుల్లయ్య నరేందర్ గౌడ్ జంగయ్య కాంపల్లి మల్లేష్ తవిటి నాగేష్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సైన్స్ కళాశాలలో.. సైబర్ క్రైం అవేర్నెస్ ప్రోగ్రామ్

నవ తెలంగాణ-కందనూలు

జిల్లాలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాలలో గురువారం సైబర్ క్రైం అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ ఉమమహేశ్వర్ రావు పాల్గొని సైబర్ క్రైమ్ మీద అవేర్నెస్ ప్రోగ్రామ్ కండక్ట్ చేశారు. ఈ ప్రోగ్రామ్‌లో ఈ మోసాలకు గురికావొద్దని చెప్పారు. అవి ఓటిపి మోసాలు, డెబిట్/ క్రెడిట్ కార్డ్ మోసాలు, పెళ్ళి సంబంధాలు, బహుమతి మోసాలు, లాటరీ మోసాలు, ఉద్యోగ మోసాలు, రుణ అనువర్తన మోసాలు, ఆన్‌లైన్ మహిళలు, పిల్లల అక్రమ రవాణా, ఆన్‌లైన్ స్టాకింగ్, టీజింగ్, చైల్డ్ అశ్లీలత, మీరు సైబర్ మోసం జరిగిందని భావిస్తే వెంటనే సైబర్ క్రైమ్స్ హెల్ప్ లైన్ నెం.1930



లేదా 155260 లేదా 100 డయల్ చేయాలని చెప్పప్పారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ సిఐపి శ్రీనివాస్, నాగర్‌కర్నూల్ ఏఎస్ఐ నిరంజన్‌రెడ్డి కానిస్టేబుల్స్ శ్రీశైలం, వెంకటేష్, హనుమంతు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందనకు వందనం



ఉప్పునుంతల : మండలం పరిధిలో ఉప్పునుంతల-తాడూర్ శివార్ మధ్యలో కేఎల్ఐ సాగునీరు రాకపోవడంతో బుధవారం నవతెలంగాణ పత్రికలో ప్రత్యేక కథనం ప్రచురించింది. తాడూరు గ్రామానికి చెందిన రైతుల ముఖాముఖి మాట్లాడి, ఇరిగేషన్ ఏఈ వివరణ తీసుకొని రైతుల వ్యవసాయ సాగునీరు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ ఏఈ రమేష్ సాగునీరు వచ్చే విధంగా కృషి చేశారు. చుట్టుపక్కల రైతులు నీళు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ ఎఫెక్ట్



ఉప్పునుంతల : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలు చేస్తూ ఇసీ ఆదేశాలు జారీ చేసింది. మండల కేంద్రంలో, గ్రామాలలో పార్టీ జెండాలకు లోగో, పేర్లు, చిత్రాలు కనిపించ కుండా ఎన్నికల అధికారులు విధి విధానాలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు నవతెలంగాణ పత్రికలో ప్రచు రించింది. ఎన్నికల యంత్రాంగం స్పందించి ముస్కు లేని పార్టీ జండాలకు ముసుకుతొడిగి స్పందించారు.

24 గంటల్లోపు సమాచారం ఇవ్వాలి

తాడూరు : 24గంటల్లోపు సమాచారం తప్పనిసరిగా ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి సాయిరమేష్ తెలిపారు. ప్రమాదంలో మరణించిన రైతులు రైతు బీమా చేసుకున్న వారు ఎవరైనా రైతులు చనిపోతే 24గంటల్లో డెత్ రికార్డింగ్ చేసినచో మాత్రమే రైతుభీమా క్లెయిమ్ సెటిల్మెంట్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు. ఈ సమాచారాన్ని ప్రజా ప్రతినిధులు యువకులు సంబంధిత కుటుంబాలకు చేరవేయాలని కోరారు.

సెంట్రల్ బలగాలతో వాహనాల తనిఖీ



కందనూలు : తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల నేపత్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎలెక్షన్ కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన 06 చెక్ పోస్టుల ను, (01) ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్, (05) ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాలను 24/7 ముమ్మరంగా తనిఖీ చేయడం జరుగుతుంది, దీనిలో బాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో చెక్ పోస్ట్‌ల వద్ద సెంట్రల్ బలగాలతో వాహనాలను తనిఖీ చేస్తున్న జిల్లాలో ఉన్న ఆఫీసర్స్ వారి యొక్క పోలీస్ సిబ్బంది.

సీఎం అల్పాహార పథకం అందజేత



తాడూర్ : ముఖ్యమంత్రి అల్పాహార పథకం తాడూరు మండల పరిధిలోని యుపిఎస్ అల్లాపూర్ శిరీష వాడ కాలనీ, పిఎస్ పాపగల్లు, యుపిఎస్ పిఎస్ హెచ్‌సి ఐతోల్, పిఎస్ విద్యా ర్థులకు ప్రతిదినం అల్పాహారాన్ని అందిస్తున్నట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు, మండల వ్యాప్తంగా 37పాఠశాలలు ఉంటే తొమ్మిది పాఠశాలలో ఇంకా ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం కాలేదు దశలవారీగా ప్రారంభం ఇస్తామన్నారు. విద్యార్థులు ఉదయం పూట ఖాళీ కడుపుతో వస్తున్నారు, అనే ఉద్దేశంతోనే మన రాష్ట్ర ప్రభుత్వం పథకం ప్రవేశపెట్టడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

బాధిత కుటుంబానికి యరా రమేష్ పరామర్శ

తాడూర్ : మండల పరిధిలోని గుంతకోడూరు గ్రామనికి చెందిన గోరెంట్ల లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సూచన మేరకు మండల అధ్యక్షులు యార రమేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మండల జనరల్ సెక్రటరీ రాజుగౌడ్ బొంద య్య కేశవులుగౌడ్, ఆంజనేయులు, భాస్కర్, శ్రీనివాసులున్నారు.

అధికారం మార్పుతోనే ప్రజల జీవితాలలో వెలుగులు

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో అధికారం మార్పు ద్వారానే ప్రజల జీవితాలలో వెలుగులు నిండుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పది సంవత్సరాలు గ్రామాలను పట్టించుకోని అధికార పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పి మోసం చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. కల్వకుర్తి మండలంలోని వేపూరు, బెక్కెర గ్రామాలలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మ వేసి కసిరెడ్డి నారాయణరెడ్డి కి అండగా నిలుస్తామని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన మండిపడ్డారు. కల్వకుర్తిలో జరిగిన రాహుల్ గాంధీ పర్యటనకు ప్రజలు



స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేదని వారికి ఘోర పరాజయం తప్పదన్నారు. అనంతరం ఆయా గ్రామాలలో అధికార పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆయన సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు పవన్‌కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు రాజేష్‌రెడ్డి, పాండురంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



వెల్దండ : కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో గురువారం మండల పరిధిలోని గాను గట్టు తండా బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. తండా సర్పంచ్ పత్య నాయక్ ఆధ్వర్యంలో 60మంది కార్యక ర్తలు కసిరెడ్డి కాంగ్రెస్ కాండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో వార్డు సభ్యులు గోపాల్‌నా యక్, బిముడునాయక్, కార్యకర్తలు రవీందర్, రమేష్, రవీం దర్, లాలునాయక్, లచ్చునాయక్, నరేష్, శివుడు, శంకర్, పెంట్య, గణేష్, రాజు, రమేష్ ఉన్నారు. కార్యక్రమంలో మం డల అధ్యక్షుడు మోతీలాల్ నాయక్, సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి , సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్, సీనియర్ నాయకులు కాడు రామ్, సర్పంచ్ కుమార్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ రవినాయక్, నాయకులు రాజశేఖర్, హరికిషన్, గున్నెల్ల శ్రీనివాస్, రాజుయాదవ్,రమేష్‌యాదవ్, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నాం గెలుపు మనదే : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ నియోజకవర్గం పట్టణ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని ప్రజల ఆశీర్వాదం మనకే ఉందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణ కేంద్రం ఎస్.ఎం.ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కొల్లాపూర్ టౌన్ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీఅర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు కొల్లాపూర్ మున్సిపాలిటిలో చాలా అభివృద్ధి పనులు చేశామని, కేసీఆర్ కెటిఆర్ సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటికి ప్రత్యేక నిధులు మంజూరు చేసుకున్నామన్నారు. బోయలపల్లి, తాల్లనరసింహపురం గ్రామాలను ప్రజల కోరిక మేరకు తిరిగి గ్రామ పంచాయితీలుగా చేసామని అన్నారు. కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ కోసం మనం కొట్లాడితే ఆ రోజు వద్దు అని చెప్పిన వాళ్ళు నేడు ప్రజల ముందుకు ఓట్లు అడగటానికి వస్తున్నారని వారికి మీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటిలో డివైడర్స్ సుందరీకరణ పనులు చేసుకున్నామని, నాలుగో వార్డులో సుందరమైన పార్కు నిర్మించుకున్నామన్నారు. హిందూ స్మశాన వాటికకు రోడ్డు నిర్మించుకున్నామని, బస్టాండ్ ఆవరణలో, కరెంట్ ఆఫీస్ ఎదురుగా రోడ్డు వెడల్పు చేసుకున్నామని మనం చేసిన పనులు కంటికి కనపడుతున్నాయని, కండ్లు ఉండి కూడా కనపడని వాళ్లకు నేను చేసిన అభివృద్ధి కనపడదు అని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మంత్రి కేటీఆర్‌కి మద్దతు తెలిపి బిఆర్ఎస్‌ను గెలిపించి కొల్లాపూర్



కోటపై గులాబీ జెండా ఎగరేద్దామని పిలుపునిచ్చారు. పాన్‌గల్ మండలం చింతకుంట, పెద్దకొత్తపల్లి మండలం మర్రికల్ గ్రామాలకు చెందిన 150మంది, చిన్నకొత్తపల్లి, బాచారం, నారాయణపల్లి 50మంది, సింగాపల్లి, రాజాపూర్ నాయకులు, యువకులు వీపనగండ్ల మండలం వల్లభాపురం తండా 15మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఆత్మీయ సమ్మేళనంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-బల్మూరు

ఆరు గ్యారెంటీలు మన అభివృద్ధికి గురుతులు అంటూ మండల కేంద్రం బల్మూరులో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ ఖదీర్ ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ గత పదేళ క్రితం బిఆర్ఎస్ ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల మేనిఫెస్టోను కచ్చితంగా అమలు చేస్తారని ప్రజలకు వివరించారు. ఆరు గ్యారంటీలు మన గ్రామీణ ప్రజల అభివృద్ధికి గురుతులని వారికి వివరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వంగూరు : అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు, ఎంపీటీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాలలో కూడా ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువకులు చాకచక్యంగా పనిచేస్తున్నారన్నారు. ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వార్డు మెంబెర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెయ్యి దెబ్బకు కారు పంచర్

ఉప్పునుంతల : మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామం బిఆర్ఎస్ నాయకులు రాజీనామ చేసి గురువారం కాంగ్రెస్‌లో చేరారు. గ్రామ బిఆర్ఎస్ 50మంది నాయకులు, కార్యకర్తలు, యువకులు, తిప్పాపూర్ గ్రామ అధికార పార్టీ డిప్యూటీ సర్పంచ్ లింగ స్వామి యాదవ్, వార్డు మెంబర్ కలముల లింగం, తనతో గ్రామ సీనియర్, యువ నాయకులు 40మంది కాంగ్రెస్ పార్టీలో స్థానిక అసెంబ్లీ అభ్యర్థి డా.వంశీకృష్ణ సతీమణి డా.అనురాధ, అమ్రాబాద్ జడ్పిటిసి, సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టీఎస్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శికి ఓయూ డాక్టరేట్

కందనూలు : టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.శ్రీధర్ శర్మ ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్‌డీ పూర్తిచేసిన సందర్భంగా నేటి ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సుందరరాజన్, అడోబ్ సిఇవో డా.శంకను నారాయణ్ (అమెరికా) చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారని జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ ప్రకటన విడుదల చేశారు. బిజినపల్లి మండలం కేత్రిబండ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న యం.శ్రీధర్ శర్మ ఉస్మానియా యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగంలో హిమటాలజీ, ఇమ్యునాలజీ అంశాలలో పరిశోధన పూర్తిచేసి డాక్టరేట్ పట్టా



పొందినందుకు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య చావ రవి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రికా ప్రధాన సంపాదకులు పాపన్న, మాణిక్‌రెడ్డి, ఎస్టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు మోతుకూరి సంయుక్త, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు అభినందించారు. ప్రకటన విడుదల చేసినవారిలో జిల్లా ఉపాధ్యక్షులు ఎ.చిన్నయ్య, యం.రమా దేవి కోశాధికారి జె.బా ల్‌రాజు, జిల్లా కార్యదర్శులు కె.శంకర్, ఆర్.రాంచంద్రు, ఆర్.లలితాబాయి, ఎన్.చంద్రశేఖర్, మహేశ్ బాబు, కె.శంకర్, ఆర్.లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

జూనియర్ లెక్చరర్ లక్ష్మికి డాక్టరేట్

నవతెలంగాణ-కందనూలు



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల హిస్టరీ లెక్చరర్ తిప్పర్తి లక్ష్మి డాక్టరేట్ పట్టా సాధించారు. ఓయూ 83వ స్నాతకోత్సవంలో భాగంగా ఠాగూర్ ఆడిటోరియంలో గవర్నర్ తమిళిసై, ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీ రవీందర్ చేతుల మీదుగా ఈ పట్టా ను అందుకున్నారు. ఉస్మానియా విశ్వవి ద్యాలయంలో జోగినీ వ్యవస్థపై ప్రొఫెసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. నిజామాబాద్ జిల్లా రాయకూర్ గ్రామానికి చెందిన నిరుపేద అబ్బయ్య, గంగవ్వ కూతురైన లక్ష్మి కష్టాలను దాటి కుగ్రామం నుంచి ఓయూలో పీజీ, పీహెచ్డీ అభ్యసించారు. తాను చిన్నప్పుడు చూసిన జోగినీల దుస్థితిని సమాజానికి తెలిపేందుకు ఈ అంశాన్ని పరిశోధిం చారు. ఏపీ, తెలంగాణలో ఇప్పటి వరకూ ఎవరూ పరిశోధించలేదు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు లక్ష్మిని అభినంది ంచారు.

వనపర్తి

'చివరి ఆయకట్టుకు సాగునీరు అందించండి'

పెబ్బేరు : చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని చివరి ఆయకట్టుకు జూరాల సాగునీరు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, రైతు సంఘం వీపనగండ్ల మండల కార్యదర్శి మహబూబ్ పాషా అవాజ్ జిల్లా కార్యదర్శి పెద్ద కాజా డిమాండ్ గురువారం ఉమ్మడి వీపనగండ్ల మండలం పిజెపి ఎడమ కాలువ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని పెబ్బేరు పిజెపి కార్యాలయం ముందు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఉమ్మడి వీపనగండ్ల మండలంలో ఉన్న పిజెపి ఎడమ కాలువ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందక దాదాపుగా మూడు గ్రామాలలో తోపాటుగా తూముకుంట రెవెన్యూ శివారులో ఇప్పటికి 550 ఎకరాల పంట పొలాలు ఎండిపోవడం జరిగింది. ఎకరాకు 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోవడం జరిగింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యుద్ధ ప్రతిపదిక మీద ఉన్న పిజెపి అధికారులు కదిలి, చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందివ్వాలని ధర్నా నిర్వహించి డిప్యూటీ ఎస్ఈ నెహ్రూకి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు రామచంద్రయ్య గౌడ్ వీపనగండ్ల మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నిరంజన్ రైతులు ఎన్ నిరంజన్ వెంకట్ రామన్ గౌడ్ నాగరాజు వెంకటమ్మ వెంకటస్వామి పెద్ద బిచ్చన్న శ్రీకాంత్ వెంకటయ్య బుడ్డన్న సుధాకర్ , తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు

ఆత్మకూరు : అమరచింత మండల పరిధిలోని వివిధ ప్రాంతాలలో గురువారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణ శివారులోని ఖానాపురం స్టేజి దగ్గర అమర చింత పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ డాక్టర్ ఆంజనేయులు ఆత్మకూరు వస్తున్న సందర్భంలో ఆయన కారును ఆపి తనిఖీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అమరచింత మండల పరిధిలోని చిన్న కడ్మూర్ ర చెక్ పోస్ట్ వద్ద టీపీసీసీ అధికార ప్రతినిధి, కల్లుగీత చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ అమరచింత నుంచి మక్తల్‌కు వెళుతుండగాఆయన కారును పోలీసులు ఆపి తనఖీ నిర్వహించారు.

బీఆర్ఎస్‌లోకి చేరిక

వనపర్తి : జిల్లా కేంద్రానికి చెందిన పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జానంపేట లీలావతి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి వాసంతి, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, నందిమల్ల భువనేశ్వర్, ఉంగ్లం అలేఖ్య తిరుమల్, నందిమల్ల శ్యాం కుమార్ పాల్గొన్నారు.

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను తప్పక అమలు చేస్తామని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జిఎంఆర్ అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి, నెల్విడి తదితర గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్ , వడ్డే కృష్ణ, ఖాజామైనద్దీన్, సాయిలు, మహదేవన్ గౌడ్, శేఖర్, నజీర్, నాగరాజు, నెల్విడి విజయ్, కొండన్న, రాములు, నరసింహులు యాదవ్, మనెమ్మ, దేవమ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి, ఏటి వెంకటన్న ప్రతాపరెడ్డి, మోహన్, గొల్ల రామ చంద్రయ్య, శ్రీహరి, ఎం.నర్సింలు, మొదలగు మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేరడం జరిగింది. సందర్భంగా మక్తల్ నియోజకవర్గం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

వనపర్తి : జిల్లా కేంద్రంలోని 4వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భాను వాళ్ల అమ్మ ఇటీవల అకాల మరణం చెందారు. గురువారం దినవారాల కార్యక్రమానికి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి హాజరై అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

రేవల్లి : మండలంలోని గొరిదేవిపల్లి గ్రామానికి చెందిన పెబ్బేటి ఎర్రబాలమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం గ్రామ సర్పంచ్ భర్త తిరుపతయ్య మంత్రి నిరంజన్ రెడ్డికి తెలియజేయగా, ఆయన వెంటనే బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం రూ.10వేల పంపించారని తెలిపారు, స్థానిక పార్టీ నాయకులతో శేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, కొరపాల కృష్ణ తెప్ప తిరుపతయ్య యాతం బంగారయ్య, మహేష్, కొరపాల రామకృష్ణ, యాతం మాషయ్య రాజు, పి బాలయ్య కలసి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

- **బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి**

ఆత్మకూరు : పట్టణంలో గురువారం టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు జడ్పిటిసి శివరంజని, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్,పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,లక్ష్మీ కాంత్ రెడ్డి , టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం : కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. గురువారం వనపర్తి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను ఎస్పీ రక్షిత కే మూర్తితో కలిసి పరిశీలించారు. జిల్లాలో నవంబర్ 3 నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్నందుంతో వనపర్తి ఐడిఓసి కార్యాలయంలో ఉన్న రిటర్నింగ్ ఆఫీస్ ఆర్ఓ కార్యాలయంలో ఏర్పాట్లు పరిశీలించారు. నామినేషన్ల సమయంలో రాజకీయ పార్టీ అభ్యర్థులు కార్యాలయానికి చేరుకునే ముందు ఐడిఓసి కార్యాలయం నుండి పలు చెక్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్లు సమర్పించే సమయంలో 5 మంది నాయకులను అనుమతిస్తారని సూచించారు. ఐడిఓసి కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి, కార్యాలయం బయట గేటు వద్దే సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నామని, బయోమెట్రిక్ వేసిన తర్వాతే గేటు లోనికి అనుమతిస్తారని సూచించారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, డిఎస్పి ఆనంద్ రెడ్డి, కలెక్టరేట్ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



వాల్మీకులు రాజకీయంగా ఎదగాలి : మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి

వాల్మీకులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ వద్ద వాల్మీకి బోయలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకుల అంశాన్ని మొట్టమొదటగా 2007 అక్టోబర్ 7న వనపర్తిలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ నాయకుడు కేసీఆర్ దృష్టికి తీసుకుని వచ్చామన్నారు. ఆంధ్రలో ఎస్టీలుగా ఉన్నారని, తెలంగాణలో బీసీలుగా ఎలా ఉంటారని, మనం వీరిని కూడా తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత చేయాలని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడు సుమారు 4లక్షలు ఉన్నారు. వీరిని ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అనుకున్నట్లు తెలిపారు. రాజకీయపరంగా కులంను తీసివేయలన్నా కలపాలన్న కేంద్రం చేతిలో



ఉంటుందన్నారు. అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ చెల్లప్ప కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. అధ్యయనం చేయడానికి ఇంత సమయం కావాలని చెబితే మళ్లీ సమయం పెంచారన్నారు. అధ్యయనం నివేదికను తీసుకుని 1శాతం కన్నా తక్కువగా ఉన్నారని, 6శాతం ఉన్న ఎస్టీ రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. కాబట్టి 10శాతంకు పెంచి వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని రాష్ట్రం ప్రభుత్వం చట్ట సభల్లో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా కేంద్రంలో చలనం లేదని విమర్శించారు. డిల్లీ కి కూడా వాల్మికి బోయలను పంపడం జరిగిందన్నారు. ఢిల్లీకి వెళ్లి తెలంగాణ ను ఎట్లా సాధించుకున్నామో అట్లాగే వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని కొట్లాడుదామన్నారు. 50ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడైనా వాల్మీకుల గురించి పట్టించుకున్న దాఖలాలున్నాయా అని ప్రశ్నించారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి కలపాలని మాట్లాడింది ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రతిపక్షాలు మాట్లాడితే మీరు గట్టిగా సమాధానం చెప్పాలన్నారు. రేపటి తరానికి మంచి విద్యను అందించాలన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత భూమి ఉన్నవాళ్ల కరెంట్, నీళ్లు, పెట్టుబడులు వస్తున్నాయని, మంచిగా బతుకుతున్నారని మంత్రి చెప్పా రు. గ్రామాలు పరిశుభ్రంగా మారాయని, వలసలు తగ్గా యన్నారు. పట్టణాల నుండి గ్రామాలకు తిరిగి వస్తున్నా రన్నారు. లోకంలో ఏదా చేయలేనోడు మస్తు చెపుతారని, వారితో అయ్యేది లేదు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్ , కౌన్సిలర్లు అలెఖ్య తిరుమల్, వాల్మీకి నాయకులు హరి శంకర్ నాయుడు, వేణుగోపాల్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ రవి, సునీల్, మధులత తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ జనా ప్రభంజనం సృష్టిస్తుంది : తుడి మేగారెడ్డి



నవతెలంగాణ-పెద్దమందడి.

వనపర్తి నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ జన ప్రభంజనం సృష్టిస్తుందని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తుడి మేఘారెడ్డి అన్నారు. గురువారం పెద్దమందడి మండల పరిధిలోని మంగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి జనం తరలివచ్చారు. మేఘారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి వందలాదిగా కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడ్డారే తప్ప నిరుపేదలను ఎక్కడ కూడా పట్టించుకోలేదన్నారు. నేడు వనపర్తి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యేతో జతకట్టిన టిడిపి నాయకులు గత పదిఏలుగా ఏనాడు కూడా అవినీతిపై ప్రశ్నించలేదన్నారు. 2014-18 ఎన్నికల్లో ప్రస్తుతం ఎమ్మెల్యే గెలుపు కోసం అహర్నిశలు పనిచేశామని అలాంటి తనను ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు గురిచేసారన్నారు. ప్రస్తుతం అన్ని సర్వేలలో ముందున్న మనకు టికెట్ కాకుండా ఇతరులకు కాంగ్రెస్ టికెట్టు కేటాయించారని వారు తెలిపారు. నియంత్ర మంత్రిని సాగనంపాలంటే మీ అందరూ ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీలో చేరిన వారికి ఆయన కండువలేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు రఘు ప్రసాద్, ఖిల్లా ఘనపురం మండల పరిషత్ అధ్యక్షులు కృష్ణ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, గణపురం మండలం రైతుబంధు సమితి అధ్యక్షులు వెంకటరావు, సర్పంచులు రాధాకృష్ణ జయంతి శ్రీనివాస్ రెడ్డి, గణపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మన్నెంకొండ, పెద్దమందడి ఎంపిటిసీలు దామోదర్, సాయి భార్గవి, మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే

కఠిన చర్యలు : ఎస్ఐ

రేవల్లి : శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగే విధంగా ప్రజల సహకరించాలని ఎస్సై శివకుమార్ కోరారు. గురువారం ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రకారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం పరిధిలోని ఫ్లగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని ఉద్దేశంతో ఫ్లగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని సూచించారు. అన్ని పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలకు లోబడి నడుచుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో 50మంది సీఆర్‌పీఎఫ్ కేంద్ర బలగాల అధికారులు , రేవల్లి మండల పోలీసులు. శివకుమార్, బాలకృష్ణ, రామకృష్ణ, ఆంజనేయు లు, శేఖర్ సిబ్బందులు పాల్గొన్నారు.

నా నిజాయితీ టికెట్ తెచ్చింది

- **కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

నవతెలంగాణ-వనపర్తి

కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా తన నిజాయితే, తనకు టికెట్ తెచ్చిందని మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి, వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం నాగవరం ఇందు గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో గురు వారం ఏర్పాటు చేసుకున్నారు. అంతకుముందు వనపర్తిలో కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ(78) బూతుస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గం(78) బూతు స్థాయి, వనపర్తి అసెంబ్లీ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తను టికెట్ కోసం వెంపర్లాడలేదని, తన నిజాయితీ రాజకీయంగా తనకు గుర్తింపును తెచ్చిందని దానివల్లే ఈరోజు టికెట్ లభించిందని చిన్న రెడ్డి చెప్పారు. కొందరు నాయకులు తమ స్వార్థం కోసం ఇతర వ్యాపారాల కోసం కాంగ్రెస్ పార్టీని వీడారని తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గంటపదంగా చెప్పారు.కాబట్టి నాయకులు కార్యకర్తలు అంతా పార్టీ విజయం కోసం పనిచేయాలని ఆయన కోరారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నాగవరం ఇందు గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు వేలాది జనాలతో పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యవర్గం జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వనపర్తి నియోజకవర్గంలో ఉండే ప్రతి గ్రామం నుంచి బిఎల్ఎ గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు గ్రామ కార్యవర్గం ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలకు. మాజీ ,తాజా జెడ్పిటిసిలకు. మాజీ తాజా సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు, తాజా సర్పంచులకు, ఉపసర్పంచులకు, వార్డు మెంబర్లకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రోజుకో పార్టీ మారే నాయకులకు టికెట్.. నాగంకు అన్యాయం

• ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



నవతెలంగాణ-కందనూలు

టిఆర్ఎస్ పార్టీలో చేరి మొదటిసారిగా నాగర్‌కర్నూల్‌కు విచ్చేస్తున్న నాగం జనార్దన్ రెడ్డికి బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, ప్రజాప్రతినిధిగా సేవలందించిన నాగం జనార్థన్ రెడ్డికి కాంగ్రెస్‌లో అవమానం జరిగింది. రోజుకో పార్టీ మారే నాయకులకు టికెట్ ఇచ్చి నాగంకు అన్యాయం చేశారు. బీఆర్ఎస్ పార్టీలోకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాం. బీఆర్ఎస్ ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడం జరిగింది. నాగం మార్గదర్శకంలో పని చేస్తాం. 90శాతం మంది నాగం వద్ద ఎదిగిన నాయకులే ఎప్పుడో రావాల్సి ఉండగా ఆలస్యంగా అయినా బీఆర్ఎస్‌లో చేరడం శుభసూచకం. నాగం ఒక ప్రాంతానికి చెందిన నాయకులు కాదు. రాష్ట్రం ఉద్యమం చేసిన సుదీర్ఘ అనుభవం ఉంది. ఈ నెల రోజుల్లో కష్టపడి బీఆర్ఎస్ జెండాను ఎగరవేయాలి. ఈ సందర్భంగా మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మర్రి గెలుపునకు నాంది. మర్రికల్ నుంచి ఘనస్వాగతం లభించింది. 1983 నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలో ప్రతి ఇంటి ఓటు పడింది. ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజల మేలు మరిచిపోలేను. కాంగ్రెస్ 30ఏళ్ల నుంచి ఉనికి కోల్పోయింది. అలాంటి పార్టీని బిజినేపల్లి సమావేశంతో నిలబెట్టాను. కూచకుళ్ల దామోదర్ రెడ్డి ఎంఎల్సీగా సేవ చేయొచ్చు. టీఆర్ఎస్ పేరు బీఆర్ఎస్‌గా మారింది. అయితే టీఆర్ఎస్ పేరిడ తప్పుడు రాజీనామా చేశారు. ఇది కూచకుళ్లకు తగునా నేను ఎమ్మెల్యే పదవి కోసం కొట్లాడి రాజీనామా ఆమోదించుకున్నాను. ఎన్ని ఊర్లు, ఎంతమంది జనాభా, ఏవసరాలున్నాయో రాజేష్ రెడ్డికి తెలియదు. అలాంటి రాజేష్ రెడ్డి ఎలా పోటీ చేస్తాడు. కూచకుళ్లకు ఎలాంటి గుర్తింపు లేదు. ఫేక్ సర్వేతో పాపులారిటీలో నేను నెంబర్ 10 ప్రజలను మోసం చేసే కూచకుళ్ల నాగర్‌కర్నూల్ కు అవసరమా...! గుడ్డిగా దరఖాస్తు చేయని 30మందికి కాంగ్రెస్‌లో టిక్కెట్లు ఇచ్చారు. కాంగ్రెస్‌తో 30ఏండ్లు కొట్లాడా బీఆర్ఎస్‌తో పదేళ్లే రాజకీయ వైరం ఉంది. సీఎం కేసీఆర్ నేను క్లోజ్ ఫ్రెండ్స్ బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్న శ్రేణులూ కలిసిపోయేలా కృషి చేస్తా కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం. కాంగ్రెస్‌లో పారాచూట్ లీడర్లు 40మంది రేవంత్ ను అన్ని విధాలా బలపరిచా. టిక్కెట్ల పంపిణీ విచిత్రంగా జరిగింది. భారీ మెజారిటీతో గెలుస్తాం. ఈ కార్యక్రమంలో బైకాని శ్రీనివాస్ యాదవ్ జక్క రఘునందన్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా జరగాలి : కలెక్టర్

నవ తెలంగాణ-అలంపూర్/జోగులాంబ గద్వాల

ఈవీఎంల కమీషనింగ్, డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా జరగాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆయా పోలింగ్ స్టేషనులకు ఈవీఎంల పంపిణీ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై మాట్లాడుతూ 10 టేబుల్ ఏర్పాటు చేసి ప్రతి టేబుల్‌కు నాలుగు కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ఏ ఏ పోలింగ్ స్టేషనులకు ఎన్ని ఈవీఎంలు పంపిణీ చేస్తున్నారో వాటి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఆయా రూట్లో బస్సులకు తగు పార్కింగ్ ఏర్పాటు చేసి బస్సుల ద్వారా చేరవేసేలా సీరియల్ నంబర్ ప్రకారం చేయాలన్నారు. ఈవీఎంల పంపిణీపై జాబితా తయారుచేసి ఎన్నికల అధికారికి పంపాలన్నారు. ఎన్నికల సిబ్బందికి ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆలంపూర్ తహసిల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయాన్ని పరిశీలించి నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లపై మాట్లాడారు.. అలంపూర్ నియోజక వర్గ పరిధిలోని అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్లు రేపటి నుండి ప్రారంభం అవుతున్నందున ఎన్నికల సిబ్బం ది నామినేషన్లు స్వీకరించేందుకు పూర్తి ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించే నామినేషన్ దాఖల్లో ప్రతి అభ్యర్థి ఫారం ఏ,బి తప్పులు లేకుండా నమోదు చేసి అఫిడవిట్‌తో సహా సమర్పించాలన్నారు. నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థుల నుండి డిపాజిట్ నగదు స్వీకరించాలన్నారు. ప్రతి అభ్యర్థి చెక్ లిస్ట్ తనిఖీ చేసి ఏరోజుకారోజు నామినేషన్ రిపోర్టును పంపాలని ఆదేశించారు. నామినేషన్లు ముందుగా ఆన్లైన్ ద్వారా చేసి ఆర్ఓ కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా తెలపలన్నారు. ఒకవేళ పోస్టల్ ద్వారా ఆన్లైన్ నామినేషన్ పత్రాలు పంపితే వాటిని పరిశీలించి నామినేషన్లు అందిన తేది, టైం నమోదు చేయాలన్నారు. చెక్ లిస్టు ప్రాపర్ గా చూసి ఇవ్వాలన్నారు. నామినేషన్‌లో అఫిడవిట్, ఎక్కడ కూడా ఖాళీగా ఉండకుండా పూర్తిగా చెక్ చేయాలనీ, బ్యాంక్ అకౌంట్ ముందే ఓపెన్ చేయాలనీ వారికీ తెలపాలన్నా రు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, ఎస్‌డిసి సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు మంజుల, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక, ఆహ్లాదానికి పర్యాటక కేంద్రబిందువు ఉమామహేశ్వర క్షేత్రం

• ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్



అచ్చంపేట రూరల్ : ఆధ్యాత్మిక, ఆహ్లాదానికే కాక పర్యాటకంగా ఉమామహేశ్వర క్షేత్రం కేంద్రబిందువవడం చాలా హర్షించదగ్గ విషయమని ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ అన్నారు. గురువారం శ్రీ కాకతీయ విద్యార్థులు విద్యా, వైజ్ఞానిక సందర్శనలో భాగంగా దాదాపు 300మంది విద్యార్థులు ఉమామహేశ్వర క్షేత్రాన్ని సందర్శించుకున్నారు. విద్యార్థులందరు క్షేతంలోని ఆహ్లాదకరమైన ప్రాంతాలలో పర్యటించి మధురమైన అనుభూతిని ఆస్వాదించిన అనంతరం క్షేతం యొక్క మహిమాన్వితను, చరిత్రను విద్యార్థులకు వివరించి, స్వామివారి దర్శనానంతరం విద్యార్థులుకు అన్నదానం చేశారు.

నేటి నుండి నామినేషన్ల స్వీకరణ : కలెక్టర్



జోగులాంబ గద్వాల : సాదారణ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నుండి 10 తారీకు వరకు నామినేషన్ స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల నియోజకవర్గ పరిధిలో జిల్లా ఐడిఓసి కార్యాలయంలోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఛాంబర్‌లో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ స్వీకరించేందుకు పూర్తి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గ పరిధిలో అలంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఓ చంద్రకళ ఆధ్వర్యంలో నామినేషన్లను స్వీకరిస్తారని తెలిపారు. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు ఎలాంటి తప్పులు లేకుండా నామినేషన్లు సమర్పించాలన్నారు. 13న నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని, 15న అభ్యర్థులు విత్‌డ్రా చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల ఖర్చుకు సంబంధించి అభ్యర్థులు కొత్తగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాల్సి ఉంటుందని, ఎలాంటి తప్పులు లేని నామినేషన్లను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టం చేయాలి

• కేంద్ర వ్యయ పరిశీలకులు భేరా రామ్‌చౌదరి



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ 2009 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్కు చెందిన భేరా రామ్ చౌదరి ని భారత ఎన్నికల కమిషన్, నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల వ్యయపరిశీలకులుగా నియ మించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తెలి పారు. వారు గురువారం జిల్లాకు చేరుకుని తనిఖీ బృందాల పనితీ రును ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శుక్ర వారం ఉదయం 11గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ, వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి, రవాణా నోడల్ అధికారి, ఎక్సైజ్ నోడల్ అధికారి, నియోజకవర్గాల సహాయ వ్యయ అధికారులు,వ్యయ పర్యవేక్షణ బృందం, పోలీసు నోడల్ అధికారి, ఆదాయపు పన్ను నోడల్ అధికారి, సీజీఎస్టీ నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. కేంద్ర వ్యయ పరిశీలకులు గురువారం జిల్లాలోని జిల్లా కేంద్రం కొల్లాపూర్ ఎక్స్ రోడ్, తాడూర్, చంద్రకల్ లో ఏర్పాటు చేసిన చెక్పోస్టులను కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల్లో పటిష్టంగా తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. తనిఖీ బృందాలతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, వాహనాల తనిఖీ నిర్వహించాలని సూచించారు. అనుమతులు లేకుండా నగదు, వస్తువులు ప్రవేశించకుండా చూడాలన్నారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం చెక్ పోస్టులో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన వెంట లైజన్ అధికారి మన్సూర్ ఉన్నారు.

మహిళలు మౌనం వీడండి : ఎస్పీ రితిరాజ్

నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల



మహిళలు, యువతులు తమపై జరిగే వేదింపులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న మౌనం వీడి నిర్భయంగా షి-టీమ్స్‌కు తెలియజేయాలని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గద్వాల్ డిఎస్పీ పి.వేంకటేశ్వర్లు పర్యవేక్షణలో నడిచే షీ-టీమ్స్ పనితీరును గత నెలకు సంభందించిన వివరాలనూ ఒక ప్రకటన ద్వారా ఆమె తెలిపారు. గత నెల రోజులకు సంబందించి బాధితుల నుండి షి-టీమ్‌కు 9 ఫిర్యాదులు అందగా వాటిలో 7 పెట్టీ కేసులు, 2 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఎక్కడైనా, ఎప్పుడైనా అమ్మాయిలు, మహిళలను వేధించే ఆకతాయిలకు జోగుళాంబ గద్వాల్ షీ-టీమ్స్, పోలీసులు వారికి కళ్లెం వేస్తున్నారన్నారు. జిల్లాలో బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, పాఠశాలలు, కాలేజీలు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారు. తొలిసారి చేసిన తప్పిదానికి చిక్కిన పోకిరీలకైతే పెట్టీ కేసులు నమోదు చేస్తున్నామని, తప్పు పునరావృతమైతే ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించా మన్నారు. అలాగే జిల్లాలో 92 ప్రదేశాలలో హాట్స్పాట్ లను గుర్తించి షి-టీమ్స్ బృందాలు ఆ ఏరియాలలో తిరుగుతూ నిఘా ఉంచడం జరుగుతోందని, కళాశాలలు, పాఠశాలలు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్ ప్రదేశాలలో 15అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆడవారికి ఎదురయ్యే భౌతిక పరమైన దాడులు, లైంగిక వేదింపులు, ప్రయాణ సమయాల్లో వేదింపులు వంటి ఇబ్బందుల నుంచి రక్షించేందుకు జోగుళాంబ గద్వాల్ పోలీసులు ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ-టీమ్ నెం.8712670312 నెంబర్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలి : అదనపు ఎస్పీ

నవతెలంగాణ-మరికల్



మండల ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఎస్ఎస్‌పీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని అదనపు ఎస్పీ నాగేంద్రుడు తెలిపారు. గురువారం మరికల్ మండలంలో తీలేరు, పెద్ద చింతకుంట, గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తా యని పోలింగ్ కేంద్రాల నందు సాయుద బలగా లతో కలిసి జిల్లా పోలీసు సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. కార్యక్రమంలో సిఐ జనార్ధన్, ఏఎస్ఐ శంకరయ్య, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి'



నవతెలంగాణ-నారాయణపేట టౌన్

గత 25రోజులుగా పాలస్తీన పై జరుగు తున్న దాడులు వెంటనే ఆపాలని పాలస్తీనకు సంఘీభావంగా సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో సంఘీభావ తెలిపారు. ఈ సంధర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉడ్మలగిద్ద గోపాల్ మాట్లాడుతూ వలస వాదులుగా అక్రమంగా వలస వచ్చిన ఇజ్రాయిల్ యూదులు పాలస్తీనను ఆక్రమించి అక్కడ నివసిస్తున్న ప్రజానీకాన్ని దేశం నుండి వెళ్ళగొట్టాలని దాడులు చేయడం జరుగుతుందన్నారు.పాలస్తీన విముక్తి కోసం జరుగుతున్న పోరాటం వర్ధిల్లాలని అన్నారు. ప్రపంచ దేశాలు ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకించిన అమెరికా, బ్రిటన్ ల సహకారంతో యుద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ యుద్ధంలో అమాయకులైన ప్రజలు దాదాపు 7 వేలకు పైబడి ఇప్పటికే చనిపోయారని, అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురై బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. వెంటనే ఇజ్రాయిల్ దాడులను ఆపి పాలస్తీనలో శాంతి నెలకొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అంజిలయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ గౌడ్, శివకుమార్, హనుమంతు, ప్రకష్, బాల్ రాజ్,మహేష్, సాధు, దొబ్బలి మల్లేష్,నగేష్ పాల్గొన్నారు.